# గ్రహబలం

**కథానిక**

భారతదేశంలో ప్రకృతి సౌందర్యానికి కొరత లేదు. ఎత్తైన పర్వత పంక్తులూ, అంతులేని అరణ్యాలూ, పొడుగైన మహా నదులూ చూచి ఆనందించగల్గిన కంటికి చాలినంత సౌందర్యం ఉంది. ఈ సంవత్సరం మే నెలలో నేను 25వ పుట్టినరోజు చేసుకున్నాను. పుట్టినరోజు తర్వాత నాకొక చిత్రమైన కోరిక పుట్టింది; ఏదైనా నదిమీద ప్రయాణం చేయాలని. నెల్లాళ్లు సెలవు కూడా ఉంది. శర్మకు వ్రాశాను, జవాబు వచ్చింది. తనకు ఆరోగ్యం సరిగాలేదనీ, నదీ ప్రయాణం తనకు ప్రస్తుతం మంచిది కాదనీ నేను వెళ్ళాలంటే గోదావరిమీద చిన్న స్టీమరు ప్రయాణం ఆనందంగా ఉంటుందనీ వ్రాశాడు.

జూన్ 15వ తేదీని ఒక స్టీమరు రాజమండ్రిలో బయలుదేరుతుందని తెలిసి ఒక టిక్కెట్టు కొనుక్కున్నాను. నది ఎగువకు 60 మైళ్ళు ప్రయాణం. స్టీమర్‌లో సగంమందికి పైగా ఒక ఎక్స్‌కర్షన్ పార్టీ. మిగతావాళ్ళు నాలాగా సరదాకోసం బయలుదేరినవాళ్ళున్నారు. ఆ స్టీమరుకు ఆ స్పెషల్ యాత్రలో అందరూ కలిసి సుమారు అరవైమంది ఉన్నారు. ప్రత్యేకంగా ఉన్న గదులు ఆరు మాత్రమే. ఒక పాతికమంది ఆ గదుల్లో చోటు రిజర్వు చేసుకున్నారు. అందులో నేనొకడిని. మిగతావాళ్ళంతా ఓపెన్ డెక్ మీదనే ఉన్నారు. 80 మైళ్ళ ప్రయాణమూ పోనూ, రానూ, మూడు రోజుల్లో చేయాలని ప్రోగ్రాం వేశారు. సాయంకాలం మూడు గంటలకు బయలుదేరింది స్టీమరు. గంటకు అయిదు మైళ్ళు మాత్రమే నడుస్తోంది. పట్నం, బ్రిడ్జి, చిన్నచిన్న గ్రామాలు గడిచినాక చీకటి పడింది. కాసేపటికి ద్వాదశి వెన్నెల కూడా వచ్చింది. నదీ కెరటాలు ఎత్తుగా లేచి పడుతున్నాయి. గాలి జోరుగా వీస్తున్నది. నదికి రెండు వైపులా చిట్టడవి, దూరంగా కొండలూ ఛాయగా కనిపిస్తున్నాయి. భోజనం ముగించి, నిద్రపోవటం ఇష్టంలేక నా గదిముందు కుర్చీలో కూర్చుని నీటి మీదకు చూస్తున్నాను. జనమంతా ఒక్కొక్కళ్ళే పడుకుంటున్నారు. నా గదిలోనే మరో నలభై ఏళ్ళాయన ప్రయాణం చేస్తున్నాడు. ఆయన కూడా నాలాగే ఒంటరిగాడని తెలుస్తోంది. నెమ్మదిగా నా వెనక్కు వచ్చి ఓ కుర్చీలాక్కుని కూర్చున్నాడు. ఆయన ముఖం ప్రశాంతంగానూ, సంతోషంగానూ ఉంది. నన్నుద్దేశించి అన్నాడు. "నేనొక్కడినే ప్రయాణం చేస్తున్నాను, మీరు కూడా అంతేలాగున్నదే?" నేను కూడా ఆయన లాల్చీ, పంచవేపూ చూస్తూ "అవునండి" అన్నాను. ఆయనే సంభాషణలోకి దింపాడు. మేము కబుర్లు మొదలుపెట్టిన అరగంట తర్వాత ఎవరో ఒక నలభై సంవత్సరాల లోపు వయస్సుగలిగిన స్త్రీ ఒకామె మా ప్రక్కనించే వెడుతూ మావద్ద చటుక్కున ఆగి, నా "మిత్రుడి"ని గుర్తించింది పలకరించింది.

"ఓ, పురుషోత్తంగారా! మిమ్మల్ని చూసి ఆరు సంవత్సరాలయింది. మీరు మా వూరు మళ్ళీ వచ్చారే కాదు" అంది. ఆమెను చూడగానే ఆయన ముఖంలో ఒక విచిత్రమైన భయం, కలవరం వ్యక్తపరిచాడు. కాని నవ్వుతూ ఏదో మాట్లాడి ఆమెను పంపించేశాడు. మళ్లీ "రేపు" పొద్దున్న కలుసుకుందా మనుకున్నారు వాళ్లు, ఆమె వెళ్ళాక నేను "మీకు ఎవరో మిత్రులు దొరికారు, సంతోషం" అన్నాను. ఆయన మాత్రం ఏమీ సంతోషం కనపర్చలేదు. కొద్ది నిముషాలు మౌనంగాఉండి ఆయన అన్నాడు.

"మీకు కథలంటే ఇష్టమేనా?"

నాకు కొంచెం ఆశ్చర్యం కలిగింది. నన్నీ ప్రశ్న ఇదివరకెవ్వరూ వెయ్యలేదు. చిన్నప్పుడు అమ్మని విసిగించేవాడిని కథలు చెప్పమని. చదువువచ్చిన తర్వాత కథలు చదవటం మొదలుపెట్టాను. తర్వాత నవలలు చదివాను. కొన్ని పందల నవలలు విసుగు, విరామంలేకుండా చదివి మానేశాను. కథలు ఒకరు చెబుతూండగా వినడంమానేసి ఎన్నో యేళ్లయింది.

ఒక అరనిముషం ఆగి అప్రయత్నంగా ఆయనతో 'ఇష్టమే'నన్నాడు. ఆయన కథ మొదలుపెట్టాడు.

"నేను పదిహేనేళ్ళ క్రిందట వ్యాపారం చేస్తూ ఉండేవాడిని. వ్యాపారంకోసం ఒకసారి రంగూన్ వెళ్ళి తిరిగి వస్తున్నాను. ఓడలో అప్రయత్నంగా ఇద్దరు తెల్గువాళ్ళు కనుపడ్డారు. యవ్వనంలో ఉన్న దంపతులు. వాళ్ళబంధువులు రంగూన్‌లో ఉంటేఆదేశంకూడా చూసివద్దామని ఆదేశం వెళ్లి తిరిగి వస్తున్నారు. వాళ్ళతో నాకు పరిచయం అయింది. ఆయన పేరు విశ్వనాథం, ఆమె పేరు విశాలమ్మ. ఆమెకి సముద్రమంటే చాలా భయమట. ఆయన బలవంతంమీద ప్రయాణం చేస్తోందిట. అస్తమానూ అంటో ఉండేది "ఓడ ములిగిపోతే ఏంగతి?" అని. అందరితోపాటు మనమూ చస్తే చస్తాం. దాని కోసం ఇంతబెంగ ఎందుకు?" అనేవాడు ఆయన. హార్బరు ఇంకా 50 మైళ్ళుఉంది. అది తుపాను లొచ్చేకాలం. ప్రయాణం క్షేమంగా గడిచి పోయిందని అంతా సంతోషిస్తున్నాం. ఉదయం 10 గంటలకల్లా కలకత్తాచేరుకుంటామని కెప్టెన్ కూడా చెప్పాడు. కాని ఆ ఉదయం తెల్లవారి యేడుగంటలయేసరికల్లా అనుకోకుండా పెద్ద గాలీ, వానా వచ్చింది." పురుషోత్తంగారి సిగరెట్టు ఆరిపోయింది. ఆయనవద్ద అగ్గిపెట్టె లేకపోతే, నా గదిలోకివెళ్ళి తీసుకొచ్చి ఇచ్చాను. ఆయన కథ సాగించాడు.

"అల్లాగ ఒకగంట అయ్యేసరికల్లా గాలి విజృంభించి ఓడ గిరగిరతిరిగి మునిగి చక్కాపోయింది. ఓడ ఎల్లాగ మునిగిందో, మేమంతా ఎట్లా ఏడిచామో, ఏమని ఏడిచామో, అదంతా ఇప్పుడనవసరం. జనాన్ని మోటారుబోట్లలోకి ఎక్కించారు. గాలి తీవ్రతకు అవీ కొన్ని ములిగినై. కాని సగంమందికిపైగా బ్రతికి హార్బరు చేరుకున్నాము. మా పేర్లు, నష్టపోయిన వస్తువుల మనుషులపేర్లు, హార్బరు అధికార్లకు చెప్పుకున్నాము. నేను ఇంతసేపూ ఆదుర్దాతో వెతుకుతున్నాను విశ్వనాథంగారూ, భార్యా ఎక్కడైనా కనిపిస్తారేమోనని. బ్రతికి బయటపడ్డ ప్రయాణీకులు వరసగా నిలబడ్డారు. హార్బరులో కొంతసేపు గడిచాక చటుక్కున విశ్వనాథంగారి భార్య కనపడింది. ... మాటలూ చూడగానే నేను విషయం గ్రహించాను! ఆమె భర్త చనిపోయాడని విన్నాక ఏవో ఓదార్పుమాటలు నేనుకూడా మాట్లాడాను. నా నష్టం ఎమంత ఎక్కువలేదు.

"నావల్ల తమకు కావలసిన సహాయం ఏదన్నా ఉంటే, సంతోషంగా చేస్తాను" అన్నాను ఆమెతో. తర్వాత ఆమె కోరికపై, ఆమె ఇంటికి టెలిగ్రాంయిచ్చి మద్రాసు మెయిలులో ప్రయాణము సాగించాము. వాళ్ళది తెనాలిట. ఆమెను వాళ్ళ యింటిదాకా తీసుకెళ్ళి ఆమెను వాళ్ళ యింటిలో దిగపెట్టి ఒకరోజు ఉండి. నేను మా ఊరు వెళ్ళిపోయాను." ఆ కథ అయిపోయిందనుకుని అన్నాను, "ఇంతవరకూ చెప్పిన కథలో చమత్కారం ఏమీలేదే!" "కథ పూర్తికాలేద"ంటూ ఆయన మళ్ళీ సాగించాడు.

"నాకొక విషయం ఆశ్చర్యం కలిగించింది. ఆమె, ఆమె తలిదండ్రులూ ఎంతగానో దుఃఖిస్తారనీ అనునయపు మాటలు ఎన్ని చెప్పినా, వినకనే పోతాయనీ, నేనూహించాను. కాని ఆమెనీ, ఆమె తలిదండ్రులనీ కలుసుకున్నాక చూస్తే నేను ఓదార్పు మాటలు అంతగా చెప్పాల్సిన అవసరం నాకేమీకనుపడలేదు. వచ్చేముందు ఉండబట్టలేక ఆమె తండ్రితో అన్నాను:

"మీ ధైర్యం చూస్తే నాకు ఆశ్చర్యం,సంతోషము కలుగుతున్నాయి."

ఆయన చిరునవ్వుతో సమాధానం చెప్పాడు.

"ఇదంతా మా ధైర్యం అనుకుంటున్నారా? కాదు. ఎన్నాళ్ళనుంచో ఇది మేము అవుతుందని అనుకుంటున్నదే. ఈ ఘోరం జరుగుతుందని ఇంచుమించు మా అందరికీ తెలుసు. ఆకథమీరు అడక్కుండానే చెబుతాను. మా అమ్మాయి ఆరు సంవత్సరాల వయసుదైనప్పుడు ఒక సన్యాసి మా ఊరు వచ్చాడు. ఈ ఊళ్ళో చాలామందికి చేతులుచూసి వాళ్ళ భవిష్యత్తు చెప్పేవాడు. ఆయన చెప్పినట్టే చాలామందికి జరుగుతోంది ఇంతవరకూ. మా అమ్మాయికి ఆయనచెప్పినదంతా అక్షరాలా జరుగుతోంది. దానికి ఇరవై రెండో యేట వైధవ్యం, నీటిగండం తప్పవన్నాడు.

ఆ గండం, దానితర్వాత ఇంకో మూడు గండాలు గడిచి బయటపడితే 60 యేళ్ళ ఆయుర్దాయం ఉంటుందన్నాడు. మేము ఈ విష

ణాలు చెబితే దాని మొగుడు వినలేదు. దాన్ని కూడా బలవంతంచేసి తీసికెళ్ళాడు రంగూన్‌కు. అనుకున్నంతా అయింది. ఇకముందైనా అది ప్రయాణాలు ఎక్కువగా చెయ్యకుండా ఉంటే బాగుంటుంది!

ఆయన కథ ముగించగానే, నేను బయలుదేరి వచ్చేశాను. మళ్లీ ఈ మధ్యనే, అంటే 1950వ సంవత్సరంలో ఆమె మళ్లీ తప్పని సరిగా ప్రయాణం చేసిందట. మెడ్రాస్ వెళ్ళి తెనాలికి తిరిగి వస్తుండగా—మీకు సుళ్లూరుపేట రైలు ప్రమాదం జ్ఞాపకంఉండే ఉంటుంది. ఈమె ఎక్కిన రైలుపెట్టె వెయ్యి చెక్కలయింది. ఇంజనుప్రక్కనే ఉంది లెండి. అందులోనూ బతికిన నలుగురిలోనూ ఈమె ఒకర్తె. పదిహేను సంవత్సరాలక్రితం కలుసుకున్నప్పటినుంచీ, ఈమె తండ్రికీ నాకూ ఒకరకమైన స్నేహం ఏర్పడింది. సంవత్సరానికొక ఉత్తరమైనా వ్రాస్తూఉంటాడు. సుమారు ఆరు సంవత్సరాల క్రితం తన కూతురు ఒక ఆడపిల్లలబడి నడుపుతూ ఉందని ఒకజాబు వ్రాశాడు. తర్వాత కొద్ది సంవత్సరాలకి సుళ్లూరు పేటరైలు ప్రమాదం అయిన తర్వాత తన కూతురు బ్రతికిన సంగతి ఆశ్చర్యంగా వ్రాశాడు. మీరు నమ్మండి, నమ్మకపోండి. ఆమె తన స్కూల్కి చందాలకోసం మళ్లీ కొన్ని సంవత్సరాల తర్వాత బయలుదేరింది. తిన్నగా మదనపల్లి వెళ్ళింది, ఎవరో కోమటి పెద్ద చందా ఇస్తానంటే" ఇక్కడ నేను పురుషోత్తంగారి ధోరణి ఆపి మాట్లాడాను. "మిగతాది మీరుచెప్ప నక్కరలేదు. మొన్న మొన్ననే మదనపల్లినుంచివస్తూ ఒకరైలు పడిపోయింది. అందులోకూడా ఆవిడఎవరో బ్రతికిందంటారు. అవునా?"

ఆయన అన్నాడు "అవును. ఈ మాత్రం గ్రహించటం మీకేమంత కష్టంకాదు." నేను సంతోషించి "బలేకథ చెప్పారండీ. మంచి కాలక్షేపం అయింది. అయినా మీరు ఆవిడకు ప్రయాణాలు చెయ్యవద్దని సలహా చెప్పరాదూ! దేశక్షేమంకోసం" అన్నాను.

"చెప్పేవాడినేకాని, ఆవిడ వినదు. పైగా ఆశ్చర్యం ఏమిటంటే ఆవిడకు పూర్వం ప్రయాణంఅంటే ఉండే భయంపోయి ఇప్పుడు ప్రయాణాపుసరదా కలిగింది. ఆవిడతం[illegible]

ఆమెకు దేశాటన చెయ్యాలని చాలా ఉబలాటంగా ఉంది, అని." నేను కుర్చీలోనుంచి లేవబోతుండగా ఆయన ఆపి అన్నాడు.

"ఇదుగో, ఒకమాట. నేను నా కథ ముగిస్తున్నాను, వినండి. ఇందాక నన్ను పలకరించినామె ఆవిడే." ఆయన పూర్తిగా ఆపుచేశాడు. ఈసారి నేను అప్రయత్నంగా కుర్చీలో కూలబడ్డాను. నాకు ఒకనిముషం ఆశ్చర్యంకలిగినమాట నిజం. కాని తర్వాత షాక్‌తిన్న గడియారంలాగ నా గుండె ఒక్క అరనిముషంసేపు ఆగిపోయింది. ఎల్లాగనో అనగలిగాను.

"అయితే ఆమె ఇప్పుడు మన స్టీమరులో ఉన్నదంటారా?" తల ఊపి, ఆయన అన్నాడు.

"మీరు ఇందాకటినుంచీ చూస్తున్నారూ? గంటక్రింతంకంటె ఇప్పుడు మబ్బు, గాలి ఎక్కువైనాయి. గమనించారా"?

కాని వెళ్ళే ప్రయాణంలో ఏం జరగలేదు. తిరిగి వచ్చేటప్పుడు పెద్ద గాలి వాన వచ్చింది. మా స్టీమరు ఇంజన్లు పాడయిపోయినాయి. ఒక బిల్లుకూడా పడిపోయింది. లంగరు వేసినా ఆగక కొట్టుకుపోతూండగా జనాన్ని చిన్న పడవల్లో అతికష్టంమీద ఒడ్డుకు చేరవేశారు. అందరం బ్రతికామని సంతోషించుతుండగా, స్టీమరు కంపెనీ మేనేజరువచ్చి గట్టిగాచెప్పాడు. "ఒక ఆడమనిషి మునిగిపోయింది. ఎంత ప్రయత్నించినా ఆమెను రక్షించలేకపోయినాం. ఆమె ఎడ్రసు తెలిసినవారెవరైనా ఉంటే దయచేసి వచ్చి చెప్పండి. ఆమె పేరు విశాలమ్మ అనిమాత్రం మాకు తెలియవచ్చింది" పురుషోత్తంగారు వెళ్ళి యేదో మాట్లాడివచ్చాడు.

మళ్ళీ నాలుగురోజుల తర్వాత గోదావరి స్టేషనులో సాయంకాలం మెయిలుఎక్కి మా ఊరు వెళ్ళటానికని బయలుదేరాను. టిక్కెట్టు కొనుక్కుని ప్లాటుఫారంమీదకు రాగానే విశాలమ్మగారు ప్రత్యక్షమైంది. నేను పలకరించాను. ఆమె నవ్వుతూ "అవునండీ, మళ్లీబ్రతికాను, చేపలుపట్టేవాళ్ళు బ్రతికించారు. మూడురోజులు ఆస్పత్రిలో ఉన్నాను. ఈ మెయిలులోనే మా ఊరు వెడుతున్నాను."

నేను చల్లగా టిక్కెట్టు వాపసుచేసి మర్నాడు

[illegible]